## తారాబలం

జన్మనక్షత్రము లగాయతు నిత్యనక్షత్రము వరకు లెక్కపెట్టి 9చే భాగించగా మిగిలిన శేషం. 1-జన్మతార, 2-సంపత్తార, 3-విపత్తార, 4-క్షేమతార, 5-ప్రత్యక్తార, 6-సాధనతార, 7-నైధనతార, 8-మిత్రతార, 9-పరమమిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 2-4-6-8-9 తారలు మంచివి. 1-3-5-7 తారలు మంచివి కావు. కృష్ణపక్షంలో, స్త్రీలకు తారాబలము ముఖ్యము. 7వ తార మిక్కిలి దుష్టము.

**దినాధిపతులను - అంకెలలోని తారాబలమును తెలిసికొను చక్రము - దిన నక్షత్రము మారగానే దినాధిపతి మారును.**

| పంచాంగములోని నక్షత్రము జన్మ లేక నామ నక్షత్రము | | | అశ్విని మఘ మూల | భరణి పూర్వఫల్గుణి పూ.షాఢ | కృత్తిక ఉత్తర ఉ.షాఢ | రోహిణి హస్త శ్రవణ | మృగశిర చిత్ర ధనిష్ఠ | ఆర్ద్ర స్వాతి శతతార | పునర్వసు విశాఖ పూ.భాద్ర | పుష్యమి అనూరాధ ఉ.భాద్ర | ఆశ్రేష జ్యేష్ఠ రేవతి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | మఘ | మూల | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 |
| భర | పుబ్బ | పూ.షా | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 |
| కృత్తి | ఉత్తర | ఉ.షా | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 |
| రోహి | హస్త | శ్రవణ | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 |
| మృగ | చిత్ర | ధని | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 |
| ఆర్ద్ర | స్వాతి | శత | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 | రవి 4 |
| పున | విశాఖ | పూ.భా | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 | కుజ 3 |
| పుష్య | అనూ | ఉ.భా | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 | గురు 2 |
| ఆశ్రే | జ్యేష్ఠ | రేవ | గురు 2 | కుజ 3 | రవి 4 | రాహు 5 | శుక్ర 6 | బుధ 7 | చంద్ర 8 | కేతు 9 | శని 1 |

**తారాబలము :** 1) జన్మతార, 2) సంపత్తార, 3) విపత్తార, 4) క్షేమతార, 5) ప్రత్యక్తార, 6) సాధనతార, 7) నైధనతార, 8) మిత్రతార, 9) పరమమిత్రతార. ఈ తొమ్మిదింటిలో 1-3-5-7 మంచివికావు. 2-4-6-8-9 తారలు మంచివి.

**చంద్రబలము చూచుకొనే విధము :** తన జన్మరాశి లగాయతు చంద్రుడున్న రాశి వరకు గణన చేయ 1-3-6-7-10-11 రాశులయందు చంద్రుడుండగా శుభము చేయును. మిగతా రాశులయందు మంచిది కాదు. విశేషమేమనగా శుక్ల పక్షమున 2-5-9 రాశులయందు, కృష్ణపక్షమున 4-8-12 రాశులయందు చంద్రుడుండగా తల్లి కుమారుని రక్షించునట్లు, చంద్రుడు మనలను రక్షించును. శుక్లపక్షములో పురుషులకు చంద్రబలము ముఖ్యము.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర జరగబోవు విషయాలు - 2025 - 2026

- శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం కోసం గంటల తరబడి ఎదురుచూపులు తప్పవు (ట్రాఫిక్ జామ్).
- బంగారం సామాన్యుడు కొనలేడు.
- వెండి కూడా బంగారంతో సమానంగా పెరుగుతుంది.
- అన్నింటిలో కల్తీ పెరుగుతుంది.
- ఎలక్ట్రిక్ వాహనాల వాడకం భారిగా పెరుగుతుంది
- మత విద్వేషాలు ఎక్కువవుతాయి.
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జి జాతకం బాగాలేదు.
- వక్ఫ్‌బోర్డ్ చట్టంలో సవరణలు జరుగుతాయి, సంచలనం అవుతాయి.
- వంట నూనెలు మరియు అన్ని రకాల ఆయిల్స్ ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతాయి,
- కొన్ని చట్టాలు రద్దు అవుతాయి. నూతన చట్టాలు అమలులోకి వస్తాయి.
- పౌరసత్వ బిల్లు అమలులోకి వస్తుంది.
- బిజేపి పార్టీ తిరుగులేని శక్తిగా మారుతుంది.
- పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో మమతా బెనర్జికి తప్పని ఓటమి.
- తమిళనాడులో బిజేపి సత్తా చాటుతుంది.
- కేరళ రాజకీయాలలో పెను మార్పులు సంభవిస్తాయి. పినరయ్ విజయన్‌కు తప్పని చిక్కులు.
- పెట్రోల్ వాడకం తగ్గుతుంది.
- పత్తి మరియు శనగలు అధిక ధర కలిగి ఉంటాయి.
- రియల్ ఎస్టేట్ రంగానికి అనుకూలంగా ఉంది.
- కొన్ని ఏరియాలలో భూముల రెట్లు ఊహించని విధంగా పెరుగుతాయి.
- సైబర్ క్రైమ్‌లు పెరుగుతాయి.

Mulugu.com శ్రీ కొడుకుల సోమేశ్వర శర్మ సిద్ధాంతి గారి అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 90141 26121 / 84669 32224
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

- లేటు వయసులో పెళ్ళి చేసుకునే వారు ఎక్కువవుతారు.
- ప్రేమ వివాహాలు ఎంత తొందరపడి చేసుకుంటారో అంతే తొందరగా విడిపోతారు.
- విడాకులు తీసుకునే వారి సంఖ్య ఎక్కువవుతుంది.
- కొన్ని నగరాలలో వాయు కాలుష్యం రికార్డును నమోదు చేస్తుంది.
- గౌ॥ నరేంద్ర మోదీకి ఆదరణ మరింత ఎక్కువవుతుంది.
- కేంద్రంలో రాజకీయ అధికార మార్పులు ఉంటాయి.
- అంతరిక్ష పరిశోధనలు 90% విజయవంతమవుతాయి.
- కోడిగుడ్డు, మాంసం అధిక ధర కలిగి ఉంటాయి.
- ఆయుర్వేదానికి, హోమియోపతి వైద్యానికి సువర్ణకాలం రానుంది.
- వాతావరణ పరిరక్షణకు కఠిన చట్టాలు, చర్యలు అమలులోకి వస్తాయి.
- చెట్ల పెంపకం తప్పనిసరి అవుతుంది.
- సుగంధ ద్రవ్యాల ధరలు విపరీతంగా పెరుగుతాయి.
- ఇకపై జరిగెవన్నీ ఆన్‌లైన్ (సైబర్) మోసాలే.
- సెల్‌ఫోన్ వాడకం ఎక్కువవుతుంది - సెల్‌ఫోన్ వాడకంలో ముప్పు తేల్చనున్న పరిశోధనలు.
- విదేశీయులకు, అక్రమ వలస దారులకు అడ్డాగా మారనున్న భాగ్యనగరం.
- ఎ.ఐ. ప్రతి రంగాన్ని శాసిస్తుంది.
- విద్య, మరియు వైద్యం వ్యాపారంలో నెంబర్ వన్ స్థానం.
- కార్పోరేట్ హాస్పిటల్‌లో బయటపడనున్న మోసాలు, దానికి మీడియానే సాక్ష్యం.
- బ్యాంకులు చేసే మోసాలు ఎక్కువవుతాయి.
- బెల్లం, చింతపండు, పంచధార అధిక ధరలు కలిగి ఉంటాయి.
- రెవెన్యూ శాఖలో మరిన్ని అవినీతి బాగోతాలు బయటపడతాయి.
- ఫ్లాప్‌లే తెలియని ఓ దర్శకుడి సినిమా అట్టర్ ఫ్లాప్.
- పేరుకే మురికి వాడలు, గజం ధర లక్షపైనే.
- చైనాతో భారత్‌కు తప్పని సరిహద్దు వివాదాలు.
- జాతీయ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంక్‌ల మధ్య పోటీ తీవ్రస్థాయిలో ఉంటుంది.
- గో సంతతి అభివృద్ధికి దేశవ్యాప్తంగా చర్యలు అమలులోకి వస్తాయి.
- చైన్ స్నాచింగ్‌లు పెరుగుతాయి.
- నకిలీ డాక్టర్‌లు గల్లీకి ఒకరు పుట్టుకొస్తారు.
- మిర్చి, ఉల్లి, పసుపు నూనె గింజలు పండించే వారికి గిట్టుబాటు ధర లభిస్తుంది.
- బి.యస్.ఎన్.ఎల్. లాభాల బాటలో పయనిస్తుంది.
- ఫార్మా రంగం, పౌల్ట్రీ రంగం వారికి కాలం అనుకూలంగా ఉంది.
- మాములు పంటలు మాదిరిగానే గంజాయి పండిస్తారు.
- సాంకేతిక, అంతరిక్ష పరీక్షలలో భారత్‌కు ప్రపంచంలోనే అగ్రస్థానము.
- యుద్ధ విమానాలు, ఆయుధాలు ఇతర దేశాలకు భారత్ నుండే ఎగుమతి.
- ప్రింటింగ్ ఖర్చులు. పేపరు రేటు భారిగా పెరుగుతాయి.
- తమిళనాడు ఎన్నికల్లో బిజేపి ముందంజ.
- కర్ణాటకలో బలహీనపడనున్న కాంగ్రెస్.
- నకిలీ బంగారం కేసులు పెరుగుతాయి.
- బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం, పరిస్థితులు చక్కబడతాయి.
- చలన చిత్ర రంగానికి మంచి కాలం.
- క్రికెట్‌లో మన భారత్ ముందంజ.
- మహిళా క్రికెట్‌లో అద్భుత విజయాలు.
- ప్రతిభకి ప్రోత్సాహాలు కరువు ( ఏ రంగంలో అయినా)
- హైందవ నినాదం ఊపందుకుంటుంది.
- విరాట్ కోహ్లి జాతకం బాగుంది. మరెన్నో రికార్డులపై కన్ను.
- ఇస్రో ప్రయోగాలతో మువ్వెన్నెల జెండా రెపరెపలు.
- రహదారులు రక్త మోడుతాయి.

Mulugu.com శ్రీ కొడుకుల సోమేశ్వర శర్మ సిద్ధాంతి గారి అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 90141 26121 / 84669 32224
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro